తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# క్షయ రహిత సమాజ ఆవిష్కరణకు కంకణం

**ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ ర్యాలీలో డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభావతిదేవి**



ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభావతిదేవి.

చిత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త:
క్షయ రహిత సమాజ ఆవిష్కరణకు నడుంబిగించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతిదేవి పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమైన ర్యాలీని డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభావతిదేవి జెండా ఊపి ప్రారంభించారు. డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభావతిదేవి మాట్లాడుతూ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది యొక్క నినాదం 'అవును క్షయ వ్యాధిని అంతం చేయవచ్చును"తో ప్రజల్లోకి వెళ్తున్నట్లు పేర్కొన్నారు. క్షయ మైక్రో బ్యాక్టీరియం ట్యూబర్కులే అనే బ్యాక్టీరియా ద్వారా వస్తుందని, జబ్బు వున్న వ్యక్తి తుమ్మినపుడు, తుంపర్లు ఆరోగ్యవంతులు పీల్చినపుడు వ్యాప్తి చెందుతుందన్నారు. శరీరంలో వెంట్రుకలు, గోర్లు మినహా ఏ భాగానికైనా టిబీ రావచ్చునన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, ఛాతీలో నొప్పి, సాయంకాలం పూట జ్వరం రావడం, బరుదు తగ్గిపోవడం, ఆకలి పూర్తిగా లేకుండా వుండటం క్షయ వ్యాధి లక్షణాలు అన్నారు. గళ్ళ పరీక్ష ద్వారా మైక్రోస్కోపిక్, సిబినాట్, ఎక్స్‌రే ద్వారా క్షయ నిర్ధారణ చేయవచ్చునన్నారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ అరుణ్‌కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు, డాక్టర్ శిరీష, డాక్టర్ సాయి షర్మిల, గుణశేఖర్, జార్జి తదితర అధికారులు, నర్సింగ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తిరుపతిలో ..



తిరుపతి హెల్త్, మార్చి 24, ప్రభాతవార్త
జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మార్చి నెల 24వ తేదిన జరిగే ప్రపంచ క్షయ నివా రణ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా డిఆర్ఓ పెంచలకిషోర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, డిఎల్ఎటిఓ డాక్టర్ అరుణ సులోచనదేవి, రుయా పల్మోనాలజీ విభాగాధిపతి డాక్టర్ సుబ్బారావు, ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభ కలిసి వైద్యులు, నర్సింగ్ విద్యార్థులతో ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న వారంతా మనందరి పంతం టిబి ఓడిపోతుంది. దేశం గెలుస్తుందని నినదించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, డిఎల్ఎటిఓ డాక్టర్ అరుణ సులోచన క్షయ రోగులకు పోషకాహారపు కిట్లను డిఆర్ఓ పెంచలకిషోర్ చేతుల మీదుగా అందించారు. రుయా సూపరింటెండెంట్ డా. రవి ప్రభు, ప్రముఖ పల్మోనాలజిస్ట్ డాక్టర్ సుబ్బారావు, ఎస్‌పిఎం డిపార్ట్మెంట్ వైద్యులు, నిర్సింగ్ విద్యార్థులు, డిఎల్ఎటిఓ సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. తర్వాత జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హరి సమక్షంలో జిల్లా క్షయ నివారణ అధికారిణి డాక్టర్ అరుణ సులోచన, డాక్టర్ రాజా, క్షయ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరీక్షలు, చికిత్స గురించి వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, పారామెడికల్ సిబ్బందికి క్షయ వ్యాధిపైన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

# భక్తులతో కిక్కిరిసిన కాణిపాకం ఆలయం



కాణిపాకం, మార్చి 24 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి అలయం ఆదివారం భక్తుల రద్ధీతో కిక్కిరిసింది. ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు కాణిపాకం స్వామివారి దర్శనార్థం పెద్దఎత్తున

# కుప్పంలో ఎన్నికల సమర శంఖారావం

**- నేటినుంచి జిల్లాలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్న చంద్రబాబు !!**
**- లక్ష మెజార్టీ సాధనే లక్ష్యం.. పార్టీ కార్యకర్తలతో భేటీకి ప్రాధాన్యత !!**
**- ప్రజల్ని సమాయత్తం చేసేలా 'ప్రజాగళం' బహిరంగ సభ !!**



కుప్పం, మార్చి 24 ప్రభాతవార్త
చిత్తూరు జిల్లాలో పసుపు దళపతి నారా చంద్రబాబు నాయుడు నేటి నుంచి ఎన్నికల శంఖారావ ం పూరించనున్నారు. ఇందుకు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నుంచే శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 160 నియోజకవర్గాల్లో పర్యటించనున్న తెదేపా అధినేత చంద్రబాబునాయుడు తన ఎన్నికల ప్రచారాన్ని కుప్పం నుంచే మొదలుపెట్టబోతున్నారు. రాష్ట్రంలో తెదేపా, జనసేన, భాజపా కూటమి అధికారంలో రావడమే ధ్యేయంగా చంద్రబాబు ఎన్నికల సమరానికి సన్నద్ధమయ్యారు. సొంత నియోజకవర్గం కుప్పంలో సోమ, మంగళవా రాల్లో చంద్రబాబు పర్యటిస్తున్నారు. 73 ఏళ్ల వయసులోను 'నవయువకుడి'లా పార్టీని అధికా రంలో తేవాలని రాజకీయ అపర చాణక్యుడిగా ఖ్యాతిగాంచిన చంద్ర బాబు అహర్నిశలు పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ శ్రేణులను ఎన్నికల యుద్ధానికి సన్నద్ధం చేసే దిశగా చర్యలు చేపడుతున్నారు. మరోపక్క అధికార వైఎస్సార్సీ వైఫల్యాలు ప్రజలకు వివరిస్తూ ప్రజలను ఎన్నికల యుద్ధానికి సమాయత్తం చేయనున్నారు. ఎన్నికలకు మరో 48 రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో కుప్పంలో చంద్రబాబు పర్యటన ప్రాధాన్యత సంతరించుకు ంది. కుప్పం పర్యటనలో భాగంగా ప్రజల్ని ఎన్నికలకు సమాయత్తం చేసేలా ప్రజాగళం బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఇక కుప్పంలో ఈ దఫా ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజార్టీ సాధనే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులు, కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయనున్నారు.

**ఆ ఘనత చంద్రబాబుకే :**
తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ప్రచారానికి, నామినేషన్ దాఖలుకు కుప్పానికి రాకున్నా చంద్రబాబుపై విశ్వాసంతో జనం తెదేపా అధినేతను గెలిపిస్తూ వస్తున్న విషయం విదితమే. చంద్రబాబు నామినేషన్ కోసం సైతం మహిళలు విరాళాలు సేకరించడం కుప్పం ప్రత్యేకత. ప్రచారం చేయకున్నా, నామినేషన్ దాఖలుకు రాకున్నా గెలుస్తూ వస్తున్న ఘనత రాష్ట్రంలో ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. చంద్రబాబు నాయుడు గత 35 ఏళ్లుగా కుప్పం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 1989లో తొలిసారి కుప్పం ఎమ్మెల్యేగా బరిలో దిగి అప్పట్లో చంద్రబాబు ప్రచారం నిర్వహించారు. మరలా ఈసారి సుదీర్ఘకాలం అనంతరం కుప్పం పర్యటనలో భాగంగా చంద్రబాబునాయుడు 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా కుప్పంలోని బాబు నగర్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టనుండడం విశేషమే.

**సమరానికి సన్నద్ధం చేసేలా మూలస్థంభాలకు దిశానిర్దేశం :**
కుప్పం రెండు రోజుల పర్యటనలో భాగంగా తెదేపా అధినేత చంద్రబాబునాయుడు పార్టీకి మూలస్థంభాలైన కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో భేటీకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీ పరంగా ఉన్న తెలుగు మహిళ, సమన్వయ కమిటీ, తెలుగు యువత, మండల పార్టీ అధ్యక్షులతో సమావేశాలు నిర్వహిస్తారు. తెదేపా శ్రేణులతో పాటు మిత్రపక్షాతతతలు జనసేన, భాజపా శ్రేణులను సైతం ఎన్నికలకు సన్నద్ధం చేయనున్నారు. పార్టీలో నేతల మధ్య సమన్వయం లోపించకుండా కలసి కట్టుగా పనిచేసేలా దిశానిర్దేశం చేయబోతున్నారు. ఇప్పటికే ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించనున్నారు.

# పటిష్ట ఏర్పాట్లతో తొలిరోజు తుంబురుతీర్థం పర్యటన ప్రశాంతం

తిరుమల, మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:
శేషాచలంకొండల్లోని తుంబురుతీర్థముక్కోటికి ఆదివారం చేరుకున్న భక్తులను పూర్తి భద్రత నడుమ అనుమతించారు. ఉదయం 5గంటలకే పాపవినాశనం మార్గంలోని ప్రవేశద్వారం వద్ద టిటిడి విజిలెన్స్ విఎస్ఒ నందకిశోర్, తిరుమల పోలీసులు నిశితంగా భక్తులను తనిఖీ చేసి అనంతరం తీర్థానికి పంపారు. తొలిరోజు ఆదివారం పవిత్రస్నానాలాచరించేందుకు వేలాదిమంది భక్తులు రావటంతో అవసరమైన సకల సౌకర్యాలు కల్పించారు.



# "ఆరణి"కి కలిసొచ్చిన కాలం!

**-జనసేన తిరుపతి ఎమ్మెల్యే టిక్కెట్ ఆయనకే !!**

తిరుపతి, మార్చి 24ప్రభాతవార్త:



"కలిసొచ్చేకాలానికి నడిచొచ్చే కొడుకు పుడతాడు" అనేచందంగా చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు ఆ పార్టీ ఈ ఎన్నికల్లో సీటు ఇవ్వకపోవడంతో తిరుపతి అసెంబ్లీకి జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారైంది. ఇక్కడ ఆయన పోటీపై స్థానిక నేతలు అసం తృప్తి వ్యక్తం చేస్తున్నా...జనసేన పార్టీ బలిజ వర్గం నాయకులు తమ వ్యతిరేక గళాన్ని వినిపించినా చివరకు అన్నీ సర్దుకుంటాయన్నట్లు జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఆరణి శ్రీనివాసులుకే తిరుపతి టిక్కెట్ కేటాయించారు. ఆయన తిరుపతి నుండి పోటీ చేస్తారని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు కూడా స్థానిక జనసేన నేతలకు తేల్చిచెప్పేశారు. దీంతో ఆయన పోటీ తప్పదని సంకేతాలు వెలువడ్డాయి. అభ్యర్థిగా ఆరణి పోటీలో దిగడంతో ఇప్పటికే ఆయన తన సామాజిక వర్గం నేతలను కలవడం, విశ్రాంత ఉద్యోగులు, నగరవాసులను, పొత్తులో భాగంగా టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నేతలను కలసి ప్రచారం మొదలుపెట్టేశారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో 2019 ఎన్నికల్లో ప్రముఖ పారిశ్రామిక వేత్త అయిన ఆరణి శ్రీనివాసులును వైసిపి నేతలు ఎంపిక చేసి చిత్తూరు టిక్కెట్ ఇప్పించారు. ఆ ఎన్నికల్లో ఆయన గెలిచారు. అయితే నియోజకవర్గంలో ఏకంగా ఓ మంత్రి ,ఆయన అనుచరులు పెత్తనం చలాయించి వారివారి పనులు చక్కబెట్టుకున్నారనేది ఆరణి వర్గం ఆరోపణలు. చిత్తూరులో ఈ సారి వైసిపి నుండి టిక్కెట్ రాకపోవడంతో ఇటీవలే పవన్‌కల్యాణ్‌ను కలసి ఆరణి జనసేన పార్టీ కండువా వేసుకున్నారు. దీంతో తిరుపతి అసెంబ్లీ నుండి పోటీకి సిద్ధమైపోయారు. మరీ ఆయనను తిరుపతి వాసులు ఎంతవరకు ఆదరిస్తారనేది ముందుముందు తేలిపోనుంది. అయితే ఆయన మాత్రం తాను అందరి వాడినని, తిరుపతిని అన్ని విధాలా అభివృద్ధిచేస్తానని, తిరుపతి వాసులకు 24గంటలూ అందూబాటులో ఉంటానని చెబుతున్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట



శ్రీకాళహస్తి, మార్చి 24 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. ఓ వైపు ఆదివారం పౌర్ణమి కావటంతో భక్త జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. దాంతో ఎటు చూసినా భక్త జనులే కనబడ్డారు. అయితే ఆలయంలో నిబంధనలు కొందరికే పరిమితంగా మారింది. ఆదివారం ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు పాతిక వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు తెలిపారు. ఇక ప్రతి ఒక్కరు టిక్కెట్లు తప్పని సరిగా కొనాలనే నిబంధనలతో కొంత రాబడి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆదివారం సుమారు 6వేల మంది దర్శనం ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను ఇఒ నాగేశ్వరరావు ఆదేశాలతో ఎఇఒలు ధనపాల్, సతీష్ మాలిక్‌లు పర్యవేక్షించారు.

**పెరుగుతున్న భక్తుల సంఖ్య:**
పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఈ దివ్యక్షేత్రానికి రోజు రోజుకు వస్తున్న భక్తుల సంఖ్యగణనీయంగా పెరుగుతుంది. వేదికల మీద రాబోవు రోజుల్లో తిరుమల కన్నా శ్రీకాళహస్తి ప్రాశస్త్యం పెరుగుతుందని ఉపన్యాసాలిచ్చే నాయకులు ఆ దిశగావచ్చే భక్తులకు సదుపాయాల కల్పనలో దృష్టి పెట్టడం లేదు. పటిష్టమైన సెక్యూరిటి వ్యవస్థ లేదు. అలా కాకుండా తిరుమల తరహాలో భక్తులు వస్తారని గొప్పలు చెప్పుకోవటం కాదు. దానికి తగిన వ్యవస్థను పాలకులు రూపొందించాలి. అతిథులకు ఇక్కడ ఆచార వ్యవహారాల గురించి తెలపాలి. సమయ పాలనపై పాలకులకే చిత్తశుద్ధి లేకుంటే ఇక భక్తులకు ఎలా ఉంటుంది?

**తండోపతండాలుగా జనం:**
తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు. కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు, పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు. ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యత ఇస్తున్నారు. దేవాదాయశాఖ స్పష్టంగా విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని ఆదేశించారు. ధర్మకర్తల మండలి తీర్మానాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకుబడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు.

**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2917 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1104, రూ.1500ల టిక్కెట్లుతో 335 మంది., రూ.2500ల టిక్కెట్లు 288, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 65 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 99 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 31. రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిటితో కిట కిట లాడింది.

## లాహిరి..లాహిరి,లాహిరిలో...
# మలయప్ప జలవిహారం

**-ముగిసిన తెప్పోత్సవాలు**



# కన్నులపండువగా ఊంజల్‌సేవ-పరవశించిన భక్తజనం

శ్రీకాళహస్తి, మార్చి 24 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెలా పౌర్ణమి రోజు నిర్వహించే ఊంజల్‌సేవను ఆదివారం ఆలయంలో కన్నులపండువగా నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామి, అమ్మ వార్ల ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయం వెలుపల ఉన్న మండపం వద్ద ఎదురెదురుగా ఆశీనుల్నిచేసి ఊంజల్‌సేవను నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రోచ్చారణల మద్య ఊంజల్‌సేవను కార్యక్రమానికి పలువురు భక్తులు తరలివచ్చారు.
కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు, సభ్యులు, ప్రత్యేకాహ్వానితులులతో పాటు పలువురు వేదపండితులుతోపాటు భక్తులు హాజరయ్యారు. ఇదిలా ఉండగా ఇటు రాజగోపురం, అటు భక్తకన్నప్ప కొండపై వెలసిన మిరుమిట్లు గొలుపుతూ కనిపించడం కమనీయం. ఈ పార్వతీ పరమేశ్వరుని విగ్రహాల పున్నమి చంద్రుడు దృశ్యం భక్తులను ఎంతో ఆకట్టుకుంది.





స్వామిఅమ్మవార్ల ఊంజల్‌సేవ, భక్తకన్నన్నప్ప కొండపై వెలసిన పార్వతీ పరమేశ్వరుల విగ్రహాల చెంత పున్నమి చంద్రుడు

# ఉమ్మడి కూటమి తిరుపతి ఎంపి అభ్యర్థిగా వరప్రసాద్

తిరుపతి, మార్చి 24ప్రభాతవార్త:



తిరుపతి జిల్లా గూడూరు వైసిపి ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వంప్రసాద్ ఉమ్మడి కూటమి తిరుపతి ఎంపి అభ్యర్థిగా ఖరారైంది. ఆదివారం న్యూఢిల్లీలో బిజెపి నేతల సమక్షంలో ఆ పార్టీ కండువా వేసుకున్నారు. మారుతున్నరాజకీయ పరిణామాలతో వైసిపిలో గూడూరు టిక్కెట్ ఇవ్వకపోవడంతో ఆయన పార్టీని వీడారు. తిరుపతి పార్లమెంట్ నుండి టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా బిజెపి తరపున ఎంపి అభ్యర్థిగా పోటీచేయనున్నారు. వెలగపల్లి వరప్రసాద్ స్వస్థలం కృష్ణాజిల్లా కొమ్మలపూడి. ఆయన విశ్రాంత ఐఏఎస్ అధికారి. 24 సంవత్సరాలు ఐఎస్‌గా ప్రజలకు సేవలు అందించారు. 2009లో విఆర్ఎస్ తీసుకున్న వరప్రసాద్ 2014లో తిరుపతి ఎంపిగా వైసిపి టిక్కెట్‌పై పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత 2019 ఎన్నికల్లో గూడూరు అసెంబ్లీకి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. ఆ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన మేరకు వారి సమస్యలు పరిష్కరించారు. ఈ ఎన్నికల్లో ఆయనకు వైసిపి అధిష్టానం మొడిచేయి చూపడంతో పార్టీని వీడాల్సిన అవసరం వచ్చింది. ఇప్పుడు బిజెపిలో చేరడంతో తిరుపతి ఎంపి స్థానం టిడిపి, జనసేన, బిజెపి పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించారు. ఆయన ఇక్కడ నుండి ఎంపిగా పోటీచేస్తారని బిజెపి వర్గాలు వెల్లడించాయి.

# మండుటెండల్లో ఎన్నికల వేడి

కోట, మార్చి 24 ప్రభాతవార్త
వాతావరణంలో మార్పుల కారణంగా మార్చిలోనే భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఫిబ్రవరి నుంచి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా మారే పరిస్థితి ఉంది. ఏప్రిల్, మే నెలల్లో వడగాలులు కూడా వీయవచ్చని వాతావరణ నిపుణులు చెప్తున్నారు. మరోవైపు మే నెలలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ రోజున ఎండ తీవ్రతను తట్టుకునేలా చేయాల్సిన ఏర్పాట్లపై ఇప్పటినుంచే యంత్రాంగం సన్నద్ధం కావాలని వివిధ పార్టీల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో 2019లో దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించారు. తొలివిడతలో భాగంగా రాష్ట్రంలో ఏప్రిల్ 11న పోలింగ్ జరిగింది. గతంలో మాదిరిగా మొదటి విడతలో అయితే ఏప్రిల్ 19న పోలింగ్ జరగాల్సి ఉంది. ఆ సమయంలోనూ ఎండ తీవ్రత ఉన్నా మే నెలతో పోలిస్తే పరిస్థితి కాస్త మెరుగే. కానీ, నాలుగో విడతలో భాగంగా మే 13న జిల్లాలో ఎన్నికలు జరగనున్నాయి. గత ఎన్నికల్లో ఏడు నియోజకవర్గాల్లో సరాసరిన 65 శాతం పోలింగ్ నమోదైంది. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుంది. ఈ సారి ఓటింగ్ శాతం పెరగాలని, ఆ దిశగా ఓటర్లలో చైతన్యం కలిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులు సూచిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా చేయాలని ఓటర్లు కోరుతున్నారు. ఎండలు మండిపోతున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు రాకుండా, వడదెబ్బ తగలకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులు సన్నద్ధం కావాల్సిన పరిస్థితి ఉంది. ఆయా చోట్ల నీడ కల్పించేందుకు, తాగునీటి కోసం ఏర్పాట్లు చేయాలని ఓటర్లు కోరుతున్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**కుప్పంరూరల్, మార్చి 24 ప్రభాతవార్త** కుప్పం మున్సిపల్ పరిధి వడ్డిపల్లి చెరువులో ప్రమాదవశాత్తు పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు, గ్రామస్తుల కథనం మేరకు వివరాలిలా.. గ్రామానికి చెందిన రెడ్డి (35) ఆదివారం తన భార్యతో కలసి దుస్తులు ఉతికేందుకై వడ్డిపల్లి చెరువుకు వెళ్లాడు. అయితే ప్రమాదవశాత్తు అతను నీట మునిగాడు. ఇది గుర్తించిన స్థానికులు పోలీసులు, ఫైర్ అధికారులకు సమాచారం అందించారు. ఫైర్ అధికారి ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో సిబ్బంది చెరువులో గాలించారు. చివరకు రెడ్డి మృతదేహం లభ్యమైంది. పోలీసులు మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆదరించండి అండగా ఉంటా : ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం, మార్చి 24 ప్రభాతవార్త



వచ్చే ఎన్నికల్లో కుప్పం నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని తాను ప్రజలకు అండగా ఉంటానని ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. ఆదివారం బడుగుమాకులపల్లి వారపుసంతలో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. బొమ్మనపల్లి - బడుగుమాకులపల్లి వరకు భరత్ సతీమణి దుర్గ, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్‌తో కలసి ప్రచారం చేపట్టారు. ప్రతి దుకాణం, ఇంటి వద్దకు వెళ్లి తనను ఆదరించాలని ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజలు తిరస్కరించవచ్చని భరత్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాసులు, ఎంపిపి వసుంధర కోదండరెడ్డి, నేతలు దండపాణి, బాబురెడ్డి, నాగమ్మ చెంగప్ప, పెద్దన్న, ఎవి జయరాం, వినోద్‌కుమార్, జగదీష్‌నాయుడు, మురళి, విశాల్ పాల్గొన్నారు. కాగా భారీ సంఖ్యలో కార్యకర్తలతో ప్రచారం చేపట్టరాదని పోలీసులు ఎమ్మెల్సీ భరత్‌కు సూచించారు.

## ప్రజల్ని మభ్యపెట్టేందుకే హంద్రీ-నీవా జలాలు ప్రారంభించారు

**శాంతిపురం, మార్చి 24 ప్రభాతవార్త** కుప్పం ప్రాంత ప్రజల్ని మభ్య పెట్టేందుకే సిఎం జగన్‌చే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌లు హంద్రీ-నీవా జలాలను ప్రారంభించారని తెదేపా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ఉయ్యాల జయరాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన శాంతిపురంలో విలేకరులతో మాట్లాడారు.కుప్పాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసింది చంద్రబాబేనన్నారు. హంద్రీ-నీవా కాలువ పనులు 87శాతం చంద్రబాబు పూర్తి చేయించారన్నారు. కాలువల విషయంలో రైతులను కోర్టుకు పంపించింది దివంగత వైకాపా ఇన్‌చార్జ్ చంద్రమౌళి కాదా అని ప్రశ్నించారు.ప్రస్తుతం కాలువల్లో నీరు కూడా లేదన్నారు. ప్రజలు గమనిస్తున్నారన్నారు. కుప్పం ప్రాంత రైతులు చంద్రబాబు సిఎం అయ్యాకే గతంలో అభివృద్ధి చెందారన్నారు. రైతులకు బిందుసేద్య పరికరాలు రాయితీతో అందించారన్నారు.

## వైఎస్.షర్మిల సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మాజీ ఎంపీపీ

**తవణంపల్లె, మార్చి 24 ప్రభాతవార్త:** తవణంపల్లె మండల మాజీ ఎంపిపి, సీనియర్ వైకాపా నాయకులు పుణ్యసముద్రం రవిప్రసాద్ ఆదివారం పీసీసీ చీఫ్ వైఎస్.షర్మిల సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లె మండలం పుణ్యసముద్రంకు చెందిన సిరవిప్రసాద్ సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడిగా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సేవలందించారు. ప్రస్తుతం వైకాపాలో క్రియాశీలకంగా వున్న రవిప్రసాద్ రానున్న ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పీసీసీ చీఫ్ షర్మిల సమక్షంలో హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో కాంగ్రెస్‌పార్టీలోచేరారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## కొండవీటి అధ్వర్యంలో వైకాపాలో చేరికలు

పుంగనూరు,మార్చి 24 ప్రభాతవార్త :



రాష్ట్ర జానపద కళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం అధ్వర్యంలో పట్టణంలోని కోనేటి పాలెంకు చెందిన పలువురు వైకాపాలో చేరారు. ఆదివారం ఉదయం ఈమేరకు మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా సారధ్యంలో కోనేటి పాలెంకు చెందిన స్టార్ ఆంజప్ప, మేస్త్రీఆంజప్ప,బండి శ్రీనివాసులు,బండిరాజ,పూలరాము,పాండు,పులిచర్లరవి,యోగానందతో పాటూ మరో యాభై మంది వరకు తెలుగుదేశం నుంచి వైకాపాలో చేరుతున్నట్లు ప్రకటించారు. వీరికి పార్టీ కండువాకప్పికొండవీటిఆహ్వానించారు.వక్ఫ్ బోర్డుచైర్మన్‌అమ్ముతోపాటూపార్టీకార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## గురజాలమ్మ సూరిరెడ్డి సన్మానించిన



ఎస్ఆర్‌పురం, మార్చి 24 ప్రభాతవార్త:

చిత్తూరు తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడును ఆదివారం కొత్తపల్లి గ్రామంకు చెందిన తెలుగుదేశం నాయకులు సూరిరెడ్డి సన్మానించారు. మండలంలోని పిల్లిగుండ్లపల్లి గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై న గురజాల జగన్మోహన్‌నాయుడును తెలుగుదేశం నాయ కులు సూరిరెడ్డి, ఆయన మిత్రులు మర్యాదపూర్వ కంగా కలిసి సన్మానించారు. అనంతరం గురజాల జగన్మోహన్‌నాయుడు సూరిరెడ్డిని సన్మానించారు.తెలుగుదేశం నాయకులు చేకూరి బాలాజీనాయుడు, జగదీష్ తదితరులు వున్నారు.

## విద్యార్థులకు విద్యతో పాటు విలువలు నేర్పండి

– సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్



చిత్తూరురూరల్, మార్చి 24 ప్రభాతవార్త:

ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యతో పాటు విలువలను నేర్పాలని ఆదివారం జరిగిన హల్లో కిడ్స్ ప్రీ స్కూల్ 3వ వార్షికోత్సవ కార్యక్రమంలో సీనియర్‌సివిల్ జడ్జీ కరుణకుమార్ కోరారు.. పిల్లలతో ప్రేమగా మెలగాలనీ, పోటీతత్వంతో చూడరాదనీ పేర్కొన్నారు. అలాగే సుప్రీంకోర్టు అడ్వకేట్ కిషోర్‌కుమార్, లిటిల్‌రోస్ పాఠశాల కరస్పాండెంట్ డా. బి. గోపాలక్రిష్ణమూర్తిలు మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులు దూరంగా హాస్టల్‌లో వుంచి చదివిస్తే భవిష్యత్తులో వారు మిమ్మల్ని వృద్ధాశ్రమంలో ఉంచడంలో సందేహం లేదన్నారు. అనంతరం హల్లో కిడ్స్ యంగ్ అండ్ డైనమిక్ కరస్పాండెంట్ డా.లోహిత్‌కుమార్ తమ పాఠశాలలోని విద్యావిధానాన్ని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అలాగే వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచిన చిన్నారులకు అతిధుల చేతులమీదుగా బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పవిత్ర లోహిత్, రాధిక గోపాలక్రిష్ణమూర్తి, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకబందం తదితరులు పాల్గొన్నారు.

## అందరిని కలుపుకొని వెళ్లాల్సిందే:పెద్దిరెడ్డి

సదుం, మార్చి24 ప్రభాతవార్త



వచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల లో వైకాపా నా యకులు కార్యకర్తలు వర్గాలు వీడాలని అందరిని కలుపుకుని వెళ్లాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిదిలోని తాటిగుంట పాలెం,రెడ్డివారిపల్లె, చింతపర్తివారి పల్లె, కంభంవారి పల్లె, ఊటుపల్లె, పాలమంద,79 ఏ చింతమాకులపల్లె పంచాయతీలలో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమం కింద గ్రామ సభలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ఎవరూ నష్ట పోలేదన్నారు. కార్యకర్తలు నాయకులు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరిని కలుపుకుని పోవాలన్నారు. వచ్చే ఎన్నికలలో మళ్లీ అన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పుంగనూరు ఎమ్మెల్యేగా, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని రాజంపేట ఎంపీగా గెలిపించుకోవాలన్నారు. కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప,మండల ఉపాధ్యక్షులు, ధనంజయరెడ్డి, అమరావతి పుత్రాజు, సింగిల్‌విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, సోమల మార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షుడు శివారెడ్డి, బోయకొండ ఆలయ కమిటీ సభ్యుడు భాస్కరరెడ్డి, మండల వైకాపా అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, జిల్లా వైకాపా ఎస్సీ సెల్‌అధ్యక్షుడు వెంకటస్వామి, కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్,యూత్ అధ్యక్షుడు వినోద్ కుమార్, సర్పంచులు ఎల్లప్ప,హనుమంతురెడ్డి ,రేణుక,దీప,మనోహరరెడ్డి, శ్రీనివాస ఎలురెడ్డి,మల్లికా ర్జుననాయుడ, ఎంపీటీసీ స్వరూపా, నాయకులు నారాయణరెడ్డి, సీతాపతి తదితరులు పాల్గొన్నారు.

## సత్వరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ నియామకం

– జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు డిమాండ్

**చిత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో శాశ్వత హెల్త్ ఆఫీసర్ నియామకం సత్వరం చేపట్టాలని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. ఇక్కడ హెల్త్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ లోకేష్‌ను కమీషనర్ డాక్టర్ జె.అరుణ డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌కు సరెండర్ చేయడంతో శానిటరీ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వారిని ఇన్‌ఛార్జీ ఎంహెచ్‌ఓగా నియమించి విధులు నిర్వర్తించుకొంటున్నారని ఆరోపించారు. ప్రజారోగ్యం విషయంలో అప్రమత్తంగా వుండాల్సిన మున్సిపాల్టీ ఆరోగ్య విభాగంలో కీలకమైన మున్సిపల్ ఆరోగ్య అధికారిని సరెండర్ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

## అన్ని రంగాల్లో మహిళలు అగ్రభాగం

చిత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త:



మహిళలు అన్ని రంగాల్లో అగ్రభాగం నిలవాలని సీనియర్ అడ్వకేట్ నళిని పిలుపునిచ్చారు. ఎపి మహిళా సమాఖ్య, ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు చిత్తూరు నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రెవెన్యూ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ అడ్వకేట్ నళిని మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎక్కడో ఒక చోట వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నారి నుండి 60 సంవత్సరాల వయస్సు గల మహిళలపై ఈవ్‌టీజింగ్, వేధింపులు, అత్యాచారాలు జరుగుతునే వున్నాయ న్నారు. ఇలాంటి సంఘటనలపై ఎపి మహిళా సమైఖ్య, ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు కార్యకర్తలు అగ్రభాగంలో నిలిచి సమస్యల పరిష్కారం కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బి.కుమారి, కార్యదర్శి రమాదేవి, మహిళా సమైఖ్య నాయకులు కవిత, లతారెడ్డి, మహిళా సంఘాల నాయకులు సుకన్య, రాజరాజేశ్వరీ, అరుణ, లత, మైధిలీ, సుజాత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఆదుకొంటున్నారు ఆదరిద్దాం : కాపునేత మిద్దింటి

**చౌడేపల్లి, మార్చి 24 ప్రభాతవార్త** పెద్దిరెడ్డి



కుటుంబం కాపులకు సముచితస్థానం కల్పించి ఆదుకొంటోంది ఆదరిద్దామని రాజంపేట, చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గాల వైకాపా యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు అన్నారు. స్థానిక ఎమ్మెస్ చారిటబుల్ ట్రస్టు భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం పుంగనూరులో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పవనాలు వీస్తున్నాయన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిలు కాపులను అభివృద్ధిలో భాగస్వాములుగా చేయడంతోపాటు సామాజికంగా, రాజకీయంగా ప్రాముఖ్యత కల్పించారని గుర్తుచేశారు. కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల్లో వ్యతిరేకంగా చెబుతున్నారని, వారందరూ పుంగనూరుకు వచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని చూడాలన్నారు. ఎ.కొత్తకోట రవి, తుంగా సురేష్, కాటిపేరి రంగా,వైకాపాయువజనజిల్లాకార్యదర్శిరాము,కాటిపేరి మురళి, గాజుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకొన్న శ్రీకీర్తనావారి సంకీర్తనా విభావరి

బోయకొండ(చౌడేపల్లి), మార్చి 24 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శ్రీకీర్తనా సంగీత అకాడమీ ఆధ్వర్యంలో వేదగిరి సుహాసినీ బృందం(హైదరాబాదు) అమ్మవారి సంకీర్తనలు భక్తులను ఆకట్టుకొంది. శక్తి స్వరూపిణీ బోయకొండ గంగమ్మ సన్నిధానంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సుహాసినీ బృందం కీర్తనలు ఆలపించారు. కలియుగ దైవం వెంకటేశ్వరుడికి అన్నమయ్య పాడిన విధంగా వీరి సంకీర్తనలు అమ్మవారిపై పాడి జేజేలు పలికించుకొన్నారు. రాబోయే కాలంలో గంగమ్మపై మరిన్ని సంకీర్తనలు చేస్తున్నట్లు బృందం తెలిపింది. వీనుల విందుగా ఆలపించిన వారికి దేవస్థానం ఛైర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళిలు గంగమ్మ దర్శన భాగ్యం కల్పించి మండపంలో వేదాశీర్వాదం అనంతరం పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. ధర్మకర్తల మండలి సభ్యులు భారతిసురేష్, ఆలయ అర్చక, అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయరహిత సమాజాన్ని నిర్మిద్ధాం : పూజ

చౌడేపల్లి, మార్చి 24 ప్రభాతవార్త

క్షయరహిత సమాజాన్ని నిర్మిద్ధామని వైద్యాధికారిణి పూజ అన్నారు. జాతీయ క్షయవ్యాధి నిర్మూలనా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది అవగాహన ర్యాలీ జరిగింది. మండలంలో 23మంది క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స చేయించుకొంటున్నారన్నారు. క్షయ లక్షణాలుంటే వివిధ పరీక్షలతోపాటు మందులు ఉచితంగా అందిస్తామన్నారు. అంతేకాకుండా వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా రూ. 500లను పౌష్టికాహారం కోసం ప్రభుత్వమందిస్తోందన్నారు. పుంగనూరులో అధునాతన యంత్రాలతో పరీక్షలు నిర్వహిస్తారనీ, వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకొని క్షయవ్యాధి నిర్మూలనకు సహకరించాలన్నారు. పిహెచ్‌ఎన్ కృష్ణవేణి, ఎంపిహెచ్‌ఎస్ జమున, బాహుద్దీన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజాసంక్షేమం

చిత్తూరురూరల్, మార్చి 24 ప్రభాతవార్త:



ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించిందని చిత్తూరు నియోజకవర్గ అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి ప్రతిమ తెలిపారు. ఆదివారం చిత్తూరు మండలం దిగువమాసపల్లి గ్రామపంచాయతీలో ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ప్రతి కార్యకర్త వీరసైనికులా పోరాడి నియోజకవర్గ అభ్యర్థి జగన్మోహన్, పార్లమెంట్ టిడిపి అభ్యర్థి ప్రసాద్‌రావులకు సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో టిడిపి.జనసేన, బిజెపి నాయకులు శశికర్‌బాబు, మోహన్‌రాజ్, మేషక్, సతీష్, జగదీశ్వరనాయుడు, రాజ్‌కుమార్, రేవతి, అను, లతా, లీలా, నవీన్. నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి ప్రాణాంతకం కాదు

**సదుం మార్చి24 ప్రభాతవార్త** క్షయ వ్యాధి అనేది ప్రాణాంతకం కాదని సదుం కమ్యూనిటీ వైద్యశాల కమిటీఛైర్మెన్ కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం సదుం, చెరుకువారిపల్లెల్లో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ వైద్యుల సూచనల మేరకు మందులను వాడితే పూర్తిగా నివారించవచ్చునని చెప్పారు. ఈసందర్బంగా క్షయ వ్యాధిపై అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ప్లేకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ వ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ వైద్యాధికారి పుష్పకుమారి,డాక్టర్ గిరీషా, చెరకువారిపల్లె పీహెచ్‌సీ వైద్యులు చరణ్,టీబీ యూనిట్ మెడికల్ ఆఫీసర్ అన్నపూర్ణ ఆరోగ్య అధికారి ఉదయభాస్కర్,టీబీ సూపర్‌వైజర్ లక్ష్మీపతి,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా టీబీ పేషంట్లకు మందులను పంపిణీ చేశారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఫ్రెండ్లీ పోలీస్‌గా ఎస్ఐ రవిబాబు



– వచ్చిన కొద్దిరోజుల్లోనే మంచి గుర్తింపు పొందిన ఓజిలి ఎస్ఐ

ఓజిలి, మార్చి 24 ప్రభాతవార్త

కర్తవ్య నిర్వహణలో, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో ప్రజారక్షణే ధ్యేయంగా అలుపెరగని డేరింగ్ అండ్ డ్యాషింగ్ పోలీసు అధికారిగా ఓజిలి ఎస్ఐ రవిబాబు వచ్చిన కొదినదరోజులకే మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట తన సేవలను అందించి అందరూ మెచ్చుకునేలా అందరి అభిమానాన్ని పొంది ఫ్రెండ్లీ పోలీస్‌గా పేరు పొందారు. గబ్బర్‌సింగ్ అనే బిరుదుతో రోల్‌మోడల్‌గా అందరి మదిలో నిలిచిపోతున్నారు. తిరుపతి, సూళ్లూరుపేటలలో బాధ్యతలు చేపట్టిన ఆయన ట్రాఫిక్ నియంత్రణపై దృష్టిపెట్టి సూపర్ పోలీస్‌గా ఎస్ఐ రవిబాబు పేరు తెచ్చుకున్నారు. ఇటీవల ఎన్నికల బదిలీలలో భాగంగా ఓజిలి పోలీసుస్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన కొద్దిరోజుల్లోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రజలతో మమేకమై పోలీసుస్టేషన్‌కు వచ్చిన బాధితులకు న్యాయం జరిగేలా చూస్తున్నారు.

## వడ్డికండ్రిగలో వైద్యశిబిరం ఏర్పాటు ...

దొరవారిసత్రం మార్చి 24 ప్రభాతవార్త :

దొరవారిసత్రం మండలం వడ్డికండ్రిగలో వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ చైతన్య తెలిపారు. ఆదివారం వార్తదినపత్రికలో వడ్డికండ్రిగలో విజృంభిస్తున్న డెంగ్యూ అనే శీర్షిక ప్రచురితం కావడంతో స్పందించిన వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఆగ్రామంలో పర్యటించి గ్రామీణ ప్రజలకు ఆరోగ్యంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.వడ్డికండ్రిగలో ప్రతిఇంటికి వెళ్ళి లార్వా,ఫీవర్ సర్వే నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ గ్రామంలో జ్వరాలు తగ్గుముఖం పట్టేవరకు మెడికల్ క్యాంప్ నిర్వహిస్తామన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో నివాసం వుండే ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటిపరిసరాల్లో మురికినీరు నిల్వచేరకుండా జాగ్రర్తలు తీసుకోవాలన్నారు.ఎవరికైన జ్వరం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలియజేశారు.

## ఘనంగా మట్టల ఆదివారం పండుగ

గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త



ఏసుప్రభు రాకను ఆనందంగా జరుపుకునే మట్టల ఆదివారం సందర్భంగా గూడూరు పట్టణంలో క్రిస్టియన్లు ఏసుప్రభు గీతాలను ఆలపిస్తూ ప్రదర్శన నిర్వహించారు. గూడూరు పట్టణంలోని ఎస్ఎఎల్‌సి చర్చి నుండి మట్టల ఆదివారం సందర్భంగా క్రిస్టియన్లు ఏసుప్రభు గీతాలు ఆలపిస్తూ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. చర్చి పాస్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభువు దీనెనలలో సమస్త ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

## చలివేంద్రం ప్రారంభం

గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త



వేసవికాలంలో చలివేంద్రాలు ప్రజలకు దాహార్తి తీర్చే కేంద్రాలుగా ఉపయోగపడతాయని డాక్టర్ రోహిణి పేర్కొన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని ఐసిఎస్ రోడ్డులోని కూరగాయల మార్కెట్ పక్కన ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో కొండూరు సుబ్రమణ్యం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, సెక్రటరీ చంద్రశేఖర్, ట్రెజరర్ శ్రీనివాసులు, విజయ్, హరిబాబు, రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఆటోలు ఢీ : ఆరుగురికి గాయాలు

వెంకటగిరి టౌన్, మార్చి 24, ప్రభాతవార్త



వెంకటగిరి - ఏర్పేడు మార్గంలోని జగ్గరాజుపల్లి గ్రామ సమీపంలో రెండు ఆటోలు ఢీకొనడంతో ఆరు మందికి గాయాలయ్యాయి. రెండు ఆటలు ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రయాణికులు గాయాల పాలయ్యారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారికి చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం తిరుపతి రు యా ఆసుపత్రికి వైద్యులు తరలించారు. గాయపడిన వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని డాక్టర్ జిలాని తెలిపారు.

## ఆనం గ్యాంగ్‌ను ప్రజలే తరిమి కొడతారు

వైసిపి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



వెంకటగిరి టౌన్, మార్చి 24, ప్రభాతవార్త

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డికి సంబంధించిన గ్యాంగ్‌ను ప్రజలే తరమి కొడతారని వైసిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఎన్‌జెఆర్ భవనంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆనం వెంకటగిరి వదిలి ఆత్మకు వెళ్లిన ఆయన ఆత్మ వెంకటగిరిలోనే తిరుగుతుందని విమర్శించారు. ఆనంకు సంబంధించిన కొందరు వ్యక్తులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. తనకు సంబంధించిన సర్పంచులు ఎంపిటిసిలు నాయకులను డబ్బులు ఇస్తామని రమ్మని ఆనం వర్గీయులు విమర్శించారు. ఆ వర్గీలను ప్రజలే తరిమికొడతారని తెలిపారు. ఆనం వర్గీయులు ఏం చేస్తున్నారు. ఎవరికి చెప్పకుండా చీకటి రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో వైసిపి విజయం సాధిస్తుందని చెప్పారు. సిఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే ఆయనను గెలిపిస్తామని చెప్పారు. ఈ నెల 27వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా సిఎం బస్సు యాత్రలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎప్పుడూ వైసిపికి అండగా ఉంటారని తెలిపారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసమే కూటమి ఏర్పాటు

మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి టౌన్, మార్చి 24, ప్రభాతవార్త

రాష్ట్ర భవిష్యత్తు కోసమే టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు ఏకమయ్యాయని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ రామకృష్ణ తెలిపారు. సినీ నటుడు రామ్ చరణ్ జన్మదిన సందర్భంగా వెంకటగిరిలోని నాగేశ్వరి కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరాన్ని అభిమానులు నిర్వహించారు. రాక్షస పాలన కూకటి వేళ్ళతో సహా మూడు పార్టీల కూటమి పెరికి వేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో రాక్షస పాలన వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి లేదనే తెలిపారు. రాష్ట్రాలు డ్రగ్స్ మాఫియాలో కూడా అధికార పార్టీకి చెందిన అందరికీ ప్రమేయం ఉందన్నారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతున్నట్లు విమర్శించారు. మే నెలలో జరగబోవు ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ రాజేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కెవికె ప్రసాద్ నాయుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీరం రాజేశ్వర రావు, కాపు బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట కృష్ణయ్య, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ట్రస్టు ద్వారా పేదలకు దుస్తులు పంపిణీ

**గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త**



గూడూరుపట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో 30 మందికి చీరలు, పంచెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు సనత్ రెడ్డి మాట్లాడుతూ నైతిక పుట్టినరోజు పురస్కరించుకొని వారి తల్లిదండ్రులు అమెరికాలో ఉన్నప్పటికీ వెస్ట్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు గత మూడు సంవత్సరాలు నుండి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న వారిని అభినందిస్తున్నానని అన్నారు. క్లబ్ సభ్యులు సమక్షంలో కేక్ కట్ చేసి అందిరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ధనంజయ రెడ్డి, రాఘవరెడ్డి, సుబ్రమణ్యం, తాళ్లూరి శ్రీనివాసులు, సేగు శ్రీనివాసులు, సిద్ధారెడ్డి, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలపై పరిశీలన



వాకాడు, మార్చి 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని 36 పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలు పై తహశీల్దార్ ఎస్‌వి నరసింహారావు పరిశీలించారు. ఆదివారం మండలంలోని బాలిరెడ్డి పాలెం, దుగ్గరాజ పట్నం, నిడిగుర్తి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎంసిసికి సంబంధించిన అన్ని ప్రదేశాలను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్‌లో మౌళిక సదుపాయాలు కల్పనకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని కోరారు. ఎన్నికల ప్రశాంతంగా జరగాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెల్వరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునీశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకంలో డాక్టర్ థామస్

పాలసముద్రం, మార్చి 24 ప్రభాతవార్త:



పాలసముద్రం పంచాయతీ కమ్మపాళ్యం గ్రామంలో ఆదివారం జొన్నవారి కుటుంబీకుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ మునీశ్వర స్వామి ఆలయ నూతన అష్టబంధన, మహా కుంభాభిషేకం కార్యక్రమాల్లో జిడినెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ థామస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో డాక్టర్ థామస్‌తో పాటు రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల దేశం ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, జిల్లా కార్యదర్శి వాసు నాయుడు, మండల ఎస్సీసెల్ దేశం అధ్యక్షుడు సాంబశివన్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనురాజు, యూనిట్ ఇన్‌ఛార్జీ విజయ్‌కుమార్, సీనియర్ నాయకురాలు ఇందిరమ్మ, నాయకులు తంగరాజు, రాంప్రసాద్ పాల్గొన్నారు.

## 'దేశం' సీనియర్ నాయకుడు మృతదేహానికి నివాళులు

పాలసముద్రం, మార్చి 24 ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెంగళ్రాజుకుప్పం పంచాయతీ వీర్లగుడి గ్రామంలో ఆదివారం మృతి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకుడు యేసు మృతదేహానికి తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ థామస్, రాష్ట్ర తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబులు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఆముదల పంచాయతీ బాలకృష్ణపురం గ్రామంలో మృతి చెందిన పార్టీ సీనియర్ నాయకులు కోదండనాయుడు భార్య శోభారాణి కర్మక్రియలకు డాక్టర్ థామస్, భీమినేని చిట్టిబాబులు ఆదివారం హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా తెలుగుదేశం కార్యదర్శి వాసునాయుడు, మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, సీనియర్ నాయకురాలు ఇందిర, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సాంబశివన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అరుళ్‌నాధన్, నాయకులు శ్రీనురాజు, తంగరాజు, నాగరాజు,ఎలుమలై,సుధాకర్‌నాయుడు, ప్రభాకర్‌నాయుడు, కేశవులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తలకోన నీటి ప్రాజెక్టును నిర్మించాలి

యర్రావారిపాలెం, మార్చి 24 ప్రభాతవార్త

తలకోన నుంచి వృధాగా వెళ్లే నీటికి అడ్డుకట్ట వేసి ప్రాజెక్టు నిర్మించాలని తలకోననీటి సాధనకమిటీ డిమాండ్‌చేసింది. ఆదివారం యర్రావారిపాలెంలో జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు డిమాండ చేశారు. సహజ సిద్దంగా ఏర్పడిన వంకలు వాగుల నుంచి వర్షా కాలం పారే నీటిని ఈ ప్రాంత ప్రజల అవసరాల కోసం ఉపయోగించాలన్నారు. దానికి విరుద్దంగా పాలకులు పరిష్కరిస్తామని చెప్పడం లేదన్నారు. చాలా మంది నీటి కోసం ఇబ్బంది పడలేక వలస పోతున్నారన్నారు. ఇప్పటికే యర్రావారిపాలెం, బోడేవాండ్లపల్లె సంతలలో కరపత్రాలను పంచి పెట్టామన్నారు. ప్రతి ఒక్కరు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సమావేశంలో అంజయ్య,పాటూరి రెడ్డెప్ప,దేవేంద్రనాయుడు, బి.రమణ, మారెళ్ల శ్రీనివాసులు, భాస్కరరెడ్డి, సుధాకరరెడ్డి, సుబ్రమణ్యం,మునికృష్ణ,ప్రసాద్, రమణాచారి కమిటీ నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలి

కాణిపాకం, మార్చి 24 ప్రభాతవార్త:

ఐరాల మండలం చిగరపల్లె రెవెన్యూ గ్రామంలో ప్రభుత్వ ఆక్రమణదారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని మండల బిజెపి అధ్యక్షుడు ఎం.కుమార్ డిమాండ్ చేశారు. చిగరలపల్లె రెవెన్యూ లెక్కదాఖలాలో సర్వే నెంబర్ 197లోని ప్రభుత్వ భూమిని కొంత మంది నాయకులు అధికారులతో కుమ్మక్కై ఆక్రమణలకు పాలడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిని అక్రమణలకు పాల్పడుతున్న వారిపైనా, వారికి సహకరిస్తున్న స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండు చేశారు. ఈమేరకు మండల బిజెపి నాయకులు ప్రకాష్, రమణ, భాస్కర్‌నాయుడు, మణి, అశోక్, మునీంద్ర ఆచ్చారి, సునీల్‌కుమార్‌లతో కలసి కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

శ్రీకాళహస్తి, మార్చి 24 ప్రభాతవార్త




ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని నగరి వీధిలో ఉన్న స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో పథక సంచాలకులు డాక్టర్ ప్రమీలమ్మ అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రమీలమ్మ మాట్లాడుతూ 2030 నాటికి క్షయ రహిత భారతదేశాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. రెండు వారాలు మించి దగ్గు ఉన్నట్లయితే అసాధారణంగా బరువు తగ్గిపోతున్న, సాయంత్రం పూట మాత్రమే జ్వరం, అర్ధరాత్రి నిద్రలో చెమటలు పట్టి తిరిగి మామూలు స్థితిరావడం వంటి లక్షణాలు కనపడిన వెంటనే క్షయ వ్యాధిగా అనుమానించి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార ప్రొటీన్, గ్లూకోస్, మందులు, బిస్కట్లు అందించారు. కార్యక్రమంలో స్టెప్స్ సంస్థడైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, సిబ్బంది రమేష్, దేవేంద్ర, భాస్కర్, సురేష్, రోజా, సునీత, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండే ఎంఎల్‌ఏను మళ్ళీ గెలిపించండి

తొట్టంబేడు, మార్చి 24 ప్రభాతవార్త



పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే పరిపాలన అం దించేందుకు, అందుబాటులో ఉన్న తన భర్త బియ్యపు మధుసూధన్‌రెడ్డిని, రాష్ట్రంలో వైఎస్‌ఆర్‌సిపి పార్టీని మరోసారి గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి సతీమణి బియ్యపుశ్రీవాణి తెలిపారు. అభి వృద్ధి కావాలా..అందుబాటులో లేని వారు కావాలా అన్న నినా దంతో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని తంగేళ్ళపాలెం పంచాయతీలోని గౌడమాల, తంగేళ్ళపాలెం క్రాస్‌రోడ్డులో గ్రామాల్లో ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధిపొందిన వారితో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుంచి అనునిత్యం ప్రజాసేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో ప్రజలకు అండగా నిలచిన ఒకే ఒక వ్యక్తి తన భర్త బియ్యపుమధుసూధన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. ముందుగా బియ్యపుశ్రీవాణికి తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నంవాసుదేవనాయుడు, ఎంపిపి ఉన్నంనిర్మల మరియు వైకాపా నాయకులు కార్యకర్తలు భారీ గజమాలతో సత్కరించారు. పిఏసిఎస్ ఛైర్మన్ మణిబాబునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు రైలు కిందపడి పురోహిత్ మూర్తి మృతి

పుత్తూరురూరల్, మార్చి 24 ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు రైలు కిందపడి పుత్తూరుకు చెందిన పురోహిత్ మూర్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం చెన్నై పట్టణ పరిధిలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి... పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర ఆలయ ఆవరణలో శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం అర్చకులు మూర్తి(58) ఆదివారం తమిళనాడులో ఓ పూజా కార్యక్రమం నిమిత్తం సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లాడు. చెన్నై పరిధిలోని అంబూరు రైల్వేస్టేషన్‌లో రైలు దిగి మరో కదులుతున్న రైలు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు అదే రైలు కింద పడడంతో రెండు కాళ్లు తెగిపోయాయి. దీంతో వెంటనే స్థానికులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వేలూరు సీఎంసీకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి-కేసు నమోదు

తొట్టంబేడు, మార్చి 24 ప్రభాతవార్త



ఆదివారం పొయ్య గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు. మృతుడి భార్య వి.రోజా పిర్యాదు మేరకు కర్ణాటక రాష్ట్రం కోలార్ డిస్ట్రిక్ హల్కుర్, శ్రీనివాసపురంలో నివావాసం ఉంటున్నామని మరో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా తన భర్త మృతిచెందినట్లు పోలీసులకు పిర్యాదు చేశారు. మృతుడి భార్య రోజా కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. శీనప్ప కుమారుడు ఎస్.చంద్రశేఖర్ (36) బొలెరో వెహికల్‌కు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 22న తన భర్త డ్రైవింగ్ డ్యూటీగా రాజమండ్రికి వెళ్ళాడు. 24వతేదీన తెల్లవారుజామున 3గంటలకు తమ బంధువు నటరాజన్ ఫోన్‌చేసి తన భర్త మరియు డ్రైవర్ చిత్తూరు జిల్లా అల్లపల్లిబైరెడ్డిలకు చెందిన ఇద్దరు డ్రైవర్లుగా రాజమండ్రికి వెళ్ళి అన్‌లోడ్ చేసి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో శ్రీకాళహస్తి-నాయుడుపేట మెయిన్‌రోడ్డులో తొట్టంబేడు మండలం పొయ్య గ్రామం వద్ద ఉన్న బ్రిడ్జిపై మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో వాహనాన్ని నడుపుతున్న రవిచంద్రారెడ్డి అతివేగంగా నడిపి రోడ్డువైపు ఆగి ఉన్న లారీని వెనుకవైపు నుంచి డీకొట్టడంతో వాహనంలో డ్రైవర్ రవిచంద్రారెడ్డి తీవ్రగాయాలకు గురికాగా చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. స్థానికులు పోలీసులు సమాచారం అందించడంతో శ్రీకాళహస్తికి చేరుకుని ప్రమాదానికి కారణమైన రవిచంద్రారెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని తొట్టంబేడు పోలీసులకు పిర్యాదుచేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం ఏరియా ఆస్పత్రికి కేసునమోదుచేసినట్లు తెలిపారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోండి..డిఎస్పీ

శ్రీకాళహస్తి, మార్చి 24 ప్రభాతవార్త



రాబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా 2024 తిరుపతి జిల్లాకు పారామిలటరీ సెంట్రల్ ఫోర్స్ రావడం జరిగిందని డిఎస్పీ ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్, టుటౌన్, రూరల్, తొట్టంబేడు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో రాబోవు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలుతీసుకోవడంతో భాగంగా సమస్యాత్మక ప్రాంతాలను కవర్‌చేస్తూ ఎపి సీడ్స్ సర్కిల్ నుంచి ఎపిఎస్‌ఆర్టీసి బస్టాండు వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఇందులో 70మంది బిఎస్‌ఎఫ్ సిబ్బంది మరియు 30మంది స్థానిక పోలీసు అధికారులు మొత్తం 100మంది పాల్గొన్నారు. బిఎస్‌ఎఫ్ నుంచి అసిస్టెంట్ కమాండర్ ముఖేష్‌కుమార్ మరియు ఒక రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు రిజర్ సబ్ ఇన్‌స్పెక్టర్ మురియు స్థానిక పోలీసు నుంచి శ్రీకాళహస్తి డిఎస్‌పి ఉమామహేవ్వరరెడ్డి, వన్‌టౌన్ సిఐ నరసింహారావు, టుటౌన్ సిఐ రారాజు, మరియు ఐదు మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు స్థాయి అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

---

## బడుగు బలహీనుల ఆశాజ్యోతి సిఎం జగన్

– డిప్యూటీ సిఎం నారాయణస్వామి



**ఎస్‌ఆర్‌పురం, మార్చి 24 ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి వారు ఆర్థికంగా ముందడుగు వేసేలా కృషి చేశారని డిప్యూటీ సిఎం నారాయణ స్వామి అన్నారు. మండలంలోని ఉడమలకుర్తి, పొదలపల్లి, చిలమాకులపల్లి, వెంకటాపురం, పిళ్ళారికుప్పం, జిఎంఆర్‌పురం గ్రామ పంచాయతీల్లో ఆదివారం డిప్యూటీ సిఎం నారాయణస్వామి వైకాపా అభ్యర్థి కృపాలక్ష్మీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్న తన కుమార్తె కృపాలక్ష్మీకి ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిట్టింగ్ ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ డిప్యూటీ సిఎం నారాయణస్వామి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ నిధులు తనతో కొట్లాడి తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ప్రసాద్‌రెడ్డి, నాయకులు జనార్ధన్, గురువారెడ్డి, మణి, సురేష్‌వర్మ, శివయ్య, డిఎస్ రాజు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## 200 మంది వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక



**వెదురుకుప్పం, మార్చి 24 ప్రభాతవార్త :** మండలంలోని గంటావారిపల్లె పంచాయితీ సర్పంచ్ శ్రీనాధ్ రెడ్డి, యూత్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డితో పాటు సుమారు రెండు వందల మంది వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర నెల్లూరు నియోజకవర్గం తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వియం. థామస్, జనసేన పార్టీ ఇన్‌చార్జీ పొన్న యుగంధర్, టీడీపీ పరిశీలకులు రవిప్రకాష్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం తెలుగు దేశం పార్టీలో చేరారు. గంటావారిపల్లె పంచాయితీలో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా గ్రామంకు చేరుకున్న టీడీపీ, జనసేన నాయకులకు ఘనంగా స్వాగతం పలికి పూల వర్షం కురిపించి బ్రహ్మరథం పట్టారు. **సర్పంచ్ వందికుంట శ్రీనాధ్ రెడ్డి,** యూత్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డిలతో పాటు సుమారు 200 మంది వైసీపీ నాయకులకు థామస్, పొన్న యుంగధర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ రెడ్డి, నియోజకవర్గం ఎన్‌ఆర్‌ఐ సమన్వయకర్త గురుసాల కిషన్ చంద్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి మునిచంద్రా రెడ్డి, టిఎన్‌టీయూసీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మోహన్ మురళీ, నియోజకవర్గం అధ్యక్షులు పోటూగారి గంగయ్య, నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, మండల కార్యదర్శి నరసింహ యాదవ్, జనసేన నాయకులు యతీశ్వర్ రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యనిషేధం మాట తప్పిన ముఖ్యమంత్రి

వైకాపాకు ఓటమి ఖాయం , టిడిపి నేత విమర్శ



**తిరుపతి హెల్త్, మార్చి 24, ప్రభాతవార్త** గత ఎన్నికలలో మహిళా ఓటర్లకు ఇచ్చిన దశలవారీగా సంపూర్ణ మద్య నిషేధం మాటను తుంగలో తొక్కి నేడు ఎలక్షన్‌లో వైసిపి అభ్యర్థుల ద్వారా ఇంటింటికి ఓట్లు అడుగుతున్న సిఎం జగన్ మాట తప్పాడా లేక మడమ తిప్పాడా అని టిడిపి స్థానిక నేత నరసింహ యాదవ్ ప్రశ్నించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆదివారం మీడియా ముందు టిడిపి నాయకులు శ్రీధర్ వర్మ, ఆర్సి మునికృష్ణ, మనోహరాచారి, కృష్ణయాదవ్ తదితరులతో కలిసి నరసింహా యాదవ్ మాట్లాడుతూ మద్య నిషేధం మాట తప్పిన ముఖ్యమంత్రి జగన్ మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. అలాగే వైసిపి హయాంలో మత్తుపదార్థాలు విపరీతంగా విక్రయిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు వైసిపి దౌర్జన్యాలను, అరాచకాలను గమనిస్తున్నారని, రానున్నది టిడిపి, జనసేన, బిజెపి (పొత్తు) పాలనేనని కొనియాడారు.

## బలిజ భవన నిర్మాణమే ఏకైక లక్ష్యం



**శ్రీకాళహస్తి, మార్చి 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో బలిజ సంఘ భవన నిర్మాణమే ఏకైక లక్ష్యమని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. ఆదివారం శ్రీకృష్ణదేవ రాయల బలిజ సంక్షేమ సంఘ మొదటి కార్యవర్గ సమావేశం అధ్యక్షులు ఉప్పు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. రెండవ సారి శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన అంజూరు తారక శ్రీనివాసులును సంఘం సత్కరించింది. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అత్యధిక సంఖ్యాకులు బలిజ, కాపు సామాజిక వర్గానికి చెందిన వారున్నామని అయితే ఎన్నికల సమయాల్లో తప్ప పట్టించుకోలేదని ఇంతకాలానికి మనకు సంఘానికి, భవన నిర్మాణానికి స్థలం లభించిందన్నారు. తనపై అభిమానంతో దళిత సంఘాలు సన్మానించటం ధన్యవాదాలు తెలిపారు. గౌరవాధ్యక్షులు గాజుల సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని ప్రతి బలిజ సామాజిక వర్గానికి చెందిన వారు భవన నిర్మాణాలు తమ బాధ్యతగా భావించి ఐకమత్యంగా నడిచి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపు నిచ్చారు. ఎంతో కాలంగా కలగా మారిన బలిజ సంక్షేమ సంఘ భవనంను పూర్తి చేసుకోవాలన్నారు. అధ్యక్షులు కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి నెల 2వ ఆదివారం కార్యవర్గ సమావేశాలు ఏర్పాటు చేసుకొని చర్చించుకుందామని వివరించారు. ప్రధాన కార్యదర్శి కంఠా ఉదయ్‌కుమార్ భవన నిర్మాణ కమిటి ప్రధాన కార్యదర్శి పోలసామి స్వర్ణమూర్తి త్వరలో భవన నిర్మాణానికి విరాళాల సేకరణ కార్యక్రమాలకు ప్రణాళిక రూపకల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో పగడాల రాజు, కోలా వెంకటేశ్వరరావు,, పూడి రవి, అంజూరు రాజ, సిద్ధులు గారి మురళి, రవి, వేణు, నాని, కొట్టేనరేష్, గోపాల్, నరసింహులు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## డాట్‌తో టిబికి చెక్..అవగాహన ర్యాలీ

శ్రీకాళహస్తి, మార్చి 24 ప్రభాతవార్త



సమాజంలో టిబి సమగ్ర నిర్మూలనకు వైద్యరంగంలో ఎన్నో ప్రయోగాలతో విజయం సాధించారని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మీ అన్నారు. ఆదివారం ప్రపంచక్షయ నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ ఆరునెలల నిరంతర డాట్ కోర్సు వాడటం ద్వారా టిబిని వ్యాధిని నివారించే అవకాశం ఉందన్నారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు ఏరియా ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ర్యాలి ఆసుపత్రినుంచి పాతవరదయ్యపాళెం రోడ్డు నాలుగుమాడావీధుల్లో సాగింది. ఈ కార్యక్రమాల్లో టిబి విభాగం సూపర్‌వైజర్ రామకృష్ణ, స్కిట్ కళాశాల నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లత, ఎల్టీ గణపతి తదితరుల సారధ్యంలో ర్యాలి నిర్వహించారు.

## చెర్లోపల్లి నుంచి భారీగా టిడిపిలో చేరికలు

శ్రీకాళహస్తిరూరల్ మార్చి 24ప్రభాతవార్త



మండలంలోని చెర్లోపల్లి గ్రామం నుంచి వైకాపా నాయకుడు రాంబాబు ఆధ్వర్యంలో టిడిపిలోకి భారీ సంఖ్యల్లో గ్రామానికి చెందిన వారు ఆదివారం భారీగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి బొజ్జల .సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబునాయుడుమాట్లా డుతూ బొజ్జల సుధీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో ఎంఎల్‌ఎగా గెలిపించుకుంటామన్నారు. శ్రీకాళహస్తిని అత్యంత సుందరంగా తీర్చిదిద్దేనాయకుడు అవుతారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. మధుసూదన్‌నాయుడు, శీనయ్య, నవీన్, చంద్ర శేఖర్ నాయుడు, రాజా, మిట్టకండ్రిగ బాబు, వెంకటేశ్వర్లు, రమేష్‌నాయుడుల సారధ్యం లో పార్టీలో చేరారు.

## వైకాపా కండువా కప్పుకున్న అక్కుర్తి యువకులు

శ్రీకాళహస్తిరూరల్, మార్చి 24 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేనా యువతకుచెందిన పలువురు ఆదివారం శ్రీకాళహస్తిలోని వైకాపా పార్టీ కార్యాలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సమక్షంలో పార్టీ కండువాను కప్పుకొని సభ్యత్వం స్వీకరించారు. గ్రామానికి చెందిన సాయి, మునస్వామి, అజయ్, గగాధరం,, విజయన్, ప్రసాద్, పవన్, కిరణ్, ఆశోక్, జనార్ధన్, వెంకటయ్య, బాబు, దేవేంద్ర, హనుమంతు, రవవి, శ్యాం తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలను, పథకాలను అమలు చేస్తున్న జగనన్న పాలనకు నియోజవర్గ ప్రజలకు నేనున్నానని ఎల్లవేళల్లో అందుబాటులో ఉంటూ ఆదుకుంటున్న నాయకుడు బియ్యపు మధుసూదనరెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై తాము పార్టీలో చేరినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన తెలుగుదేశంపార్టీకే సాధ్యం

–కొత్తకండ్రిగలో బొజ్జలరిషితారెడ్డికి ఘనస్వాగతం

తొట్టంబేడు, మార్చి 24 ప్రభాతవార్త



సంక్షేమ పాలన కావాలంటే తెలుగుదేశంపార్టీకి పట్టం కట్టాలని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని ఆదరించాలని బొజ్జలసుధీర్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జిబొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జలరిషితారెడ్డి అన్నారు ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని కొత్తకండ్రిగ(పికె) పంచాయతీలో పర్యటిస్తూ కరపత్రాలను పంపిణీచేశారు. వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్య తిరేఖ విధానాలను ఎండగడుతూ సుధీర్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, మండల అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, పాలసరఫరా సంఘ మాజీ ఛైర్మన్ రావిళ్ళమునిరాజనాయుడు, మాజీ జడ్పీటిసి వెంకటాచలం, మాజీ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ జయ చంద్రనాయుడు, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మసంరక్షణకోసమే గన్‌షూట్ థెరఫి

శ్రీకాళహస్తి, మార్చి 24 ప్రభాతవార్త



ఆత్మసంరక్షణ కోసమే గన్‌షూట్ థెరఫి ఎంతో ఉపయోగపడుతుందని మాస్టర్ ధనుష్ అన్నారు. స్పోర్ట్స్ ఫిజికల్ ఫిట్నెస్ అసోసియేషన్ ఏపి ఆధ్వర్యంలో పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఎయిర్‌గన్ షూటింగ్ ట్రైనింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. ఎయిర్‌గన్ షూటింగ్ ఎలా ఉపయోగించడంపై ట్రైనింగ్ కార్యక్రమం జరిగింది. గురిపై ఏకాగ్రత ఎలా చేయడం అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగిరెడ్డి, మాస్టర్ ధనుష్, అసోసియేషన్ సభ్యులు గౌతమ్, సురేష్, సతీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. మాస్టర్ ధనుష్ మాట్లాడుతూ ఎయిర్‌గన్ షూటింగ్ నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు వారి లక్ష్యంపై గురి ఎలా ఏకాగ్రత చేయడం అనే దానిపై అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ విద్య మార్షల్ ఆర్ట్స్‌లో ఒక భాగం అని తెలిపారు. దీని వల్ల విద్యార్థుల యొక్క చురుకుదనం పెరుగుతుందని శారీరకదృఢత్వం, మానసికోల్లాసంగా ఉంటారని తెలిపారు.

## చంద్రబాబును కలసిన కన్నావరం

శ్రీకాళహస్తి, మార్చి 24 ప్రభాతవార్త



గాండ్ల, తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును ఆదివారం ఆయన మర్యాదపూర్వకంగా కలసి శ్రీకాళహస్తీశ్వరుని తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం గాండ్ల కులస్తుల సమస్యలను తెలుసుకుని ఖచ్చితంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజికంగా రాజకీయంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గాండ్ల, తెలికుల, సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ చిత్రచేడువిశాలాక్షి, గిద్దలూరి ప్రభాకర్, హరగోపాల్‌రావు, సింగవరపు సత్యనారాయణ, దూదిరాము తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## క్షయ వ్యాధి నియంత్రణ సాధ్యమే

హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ

**చంద్రగిరి, మార్చి 24 ప్రభాతవార్త:** సకాలంలో వ్యాధి నిర్ధారణ, వైద్య సంరక్షణ, చికిత్స, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా క్షయ వ్యాధి నియంత్రణ సాధ్యమేనని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శశికళ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదర్శ గ్రామీణ ఆరోగ్య పరిశోధనా విభాగం, గ్రామీణ వైద్య ఆరోగ్య శిక్షణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో రాయలపురం పంచాయతీ, వెంకటం పేట గ్రామంలో ఆదివారం క్షయ వ్యాధి పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణ నాటి నుండి వైద్యులు సూచనల మేరకు సక్రమంగా మందులు వినియోగించడం ద్వారా నయం చేసుకోవచ్చునన్నారు. అయితే చికిత్స సమయంలో తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా కుటుంబ సభ్యులకు, ఇతరులకు సోకే ప్రమాదాన్ని నివారించవచ్చన్నారు. 2025 సంవత్సరాంతానికి క్షయ వ్యాధిని నిర్మూలించాలనే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రిలో బిసి హాస్టల్ విద్యార్థులకు ఎం.ఆర్.హెచ్.ఆర్.యు శాస్త్రవేత్త డాక్టర్ యు.వి.ప్రసాద్ అవగాహన కల్పించారు. అనంతరం క్షయ వ్యాధి నిర్మూలనపై హాస్పిటల్ నుండి ర్యాలీగా టవర్ క్లాక్ వద్దకు చేరుకుని మానవ హారం నిర్మించి నినదించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.హెచ్.ఆర్.యు శాస్త్రవేత్తలు డాక్టర్ జి.వెన్నెల, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సౌమ్యప్రియ, హెల్త్ ఎడ్యుకేటర్ ఎం.తాతాబాయి, సీనియర్ సూపర్‌వైజర్ వెంకటరమణ, డాక్టర్స్ ప్రీతి సౌమ్య, భవ్యశ్రీ, సమీర్, సనావుల్లా, సుచరిత, వేణుశ్రీ, తేజశ్వీ, హెల్త్ సూపర్‌వైజర్ ప్రమీల, ఎంపిహెచ్ఎ సుబ్బలక్ష్మి, పిహెచ్ఎన్ పద్మావతమ్మ, ఏఎన్ఎం గిరిజ, శశిరేఖ, నర్సింగ్ స్టాఫ్ భాను, శ్వేత, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## అనుప్పల్లి పంచాయతీలో పలువురు టిడిపిలో చేరిక

టిడిపిలో చేరిన తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి

రామచంద్రాపురం, మార్చి 24 ప్రభాతవార్త:



అనుప్పల్లి పంచాయతీకి చెందిన పలు కుటుంబాలు వైసిపికి షాక్ ఇస్తూ ఆదివారం టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో చేరారు. నూతుగుంట పల్లికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వీరికి పులివర్తి నాని టిడిపి కండువాలు మెడలోవేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పులివర్తి నాని పోరాట పటిమను చూసి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అనంతరం నాని మాట్లాడుతూ డికెటి భూములకు పట్టాలు ఇస్తామన్న జగన్ హామీ ఏమైందని ప్రశ్నించారు. 10 ఏళ్ళుగా రాయలచెరువుకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమైన ఎంఎల్ఏ నాలుగు పదవులతో అడ్డగోలుగా సంపాదించుకున్నారంటూ దుయ్యబట్టారు. అంతకుముందు టిడిపి సీనియర్ నాయకుడు, గ్రామకమిటీ అధ్యక్షుడు మహ్మద్ రఫీ మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, చినబాబు, నరశింహారెడ్డి, నూతుగుంటపల్లి చిట్టి, కోరా హరిప్రసాద్, విజయ్‌కుమార్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, బీగాల అరుణ, గుణసుందరి, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ అనుకూల ప్రతికూల శక్తుల పోరాటం

ఏఐఏవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి

చంద్రగిరి, మార్చి 24 ప్రభాతవార్త:

2024 సార్వ త్రిక ఎన్నికలలో రాజ్యాంగ అనుకూల, ప్రతికూల శక్తులకు పోరాటం జరుగనున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం, బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం చంద్రగిరి బైపాస్ వద్ద ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వచ్చే ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేశారు. ఇందు కోసం బహుజన వర్గాలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. బిజెపికి చెందిన ఒ పార్లమెంట్ సభ్యుడు 2024 సార్వత్రిక ఎన్నికలలో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగం నుండి లౌకిక వాదం, సెక్యులర్ పదాలను తొలగిస్తామని అన్నారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా బిజెపి నుండి దేశాన్ని కాపాడుకోవాలన్నారు.

## చేనేత కుటుంబం ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు చేపట్టాలి

కార్మిక యూనియన్ నాయకులు గుత్తి త్యాగరాజు డిమాండ్

వరదయ్యపాలెం, మార్చి 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో కొత్త మాధవరం చేనేత కుటుంబం పాలా సుబ్బారావు, పద్మావతి, వినయల ఆత్మహత్యపై ఆదివారం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కెవి కుప్పయ్య శెట్టి (నగరి), రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు జెవి రమణ (మదనపల్లె), రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వాసు (తిరుపతి), రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రామ్మోహన్ (మదనపల్లి), రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుత్తి త్యాగరాజు (వరదయ్యపాలెం), శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు తలారి ఆంజనేయులు (శ్రీ సత్యసాయి జిల్లా), చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. షణ్ముగ వర్మ (పెనుమూరు) తదితరులు పాల్గొనగా టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో చేనేత కుటుంబం ఆత్మహత్యపై మాట్లాడడం జరిగింది. మరణించిన కుటుంబ సభ్యులకు చేనేత కార్మిక యూనియన్ శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గుత్తి త్యాగరాజు ఆధ్వర్యంలో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చేనేత నాయకులు మాట్లాడుతూ ఒంటిమిట్ట చేనేత కార్మిక కుటుంబం ఆత్మహత్యకు పాల్పడడం సరైన పద్ధతి కాదని, ఈ ఘటనపై అన్ని వర్గాలు కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.

## ప్రజల ఆశీర్వాదమే శ్రీరామరక్ష - ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

*రేణిగుంట, మార్చి 24 ప్రభాతవార్త:*



ప్రజల ఆశీర్వాద బలమే తనకు శ్రీరామరక్ష అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. రేణిగుంట పట్టణంలో ఆదివారం మేము సిద్ధం మా బూత్ సిద్ధం సమావేశం జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ 2019లో జరిగిన ఎన్నికల్లో ప్రజల భిక్షతో అఖండ మెజారిటీ సాధించి ఎమ్మెల్యేగా గెలుపొందానన్నారు. అప్పటి నుంచి నిరంతరం ప్రజాసేవ చేస్తున్నానన్నారు. సోమవారం నుంచి తన సతీమణి శ్రీవాణిరెడ్డి రేణిగుంట మండలంలో ఎన్నికల ప్రచారం చేస్తారని పార్టీ శ్రేణులు ఆమెకు సహకరించాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించి ఇంకోసారి ప్రజాసేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, మండల వైసీపీ అధ్యక్షుడు డా. గంగారి రమేష్, టౌన్ వైసీపీ ప్రెసిడెంట్ ప్రభాకర్, కో-ఆప్షన్ మెంబరు అసన్, సర్పంచ్ నాగేషం, తిరుపతి జిల్లా వైసీపీ ముస్లిం మైనారిటీ ప్రెసిడెంట్ షేక్ మహ్మద్ రసూల్, మండల వైసీపీ ముస్లిం మైనారిటీ ప్రెసిడెంట్ ఖాదర్, టౌన్ వైసీపీ ముస్లిం మైనారిటీ ప్రెసిడెంట్ రఫీ ఉల్లా, విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ ఆచారి శీను, మాజీ ఎంపీటీసీ నాగరాజు, వైసీపీ సీనియర్ నేతలు శ్రీధర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, డా. గౌరి, హరిరెడ్డి, మన్యం శ్రీనివాసులురెడ్డి(ఎంఎస్ఆర్), వెంకటరమణ, షబ్బీర్, రాజేంద్ర అప్పారెడ్డి, జాన్‌బాబు, షరీఫ్, సుందర్‌మూర్తి, మిథున్, జగన్, ఈశ్వరి, రిజ్వాన్, మస్తాన్, ఇంద్రాణి, ఉప్పు రమణ, మళ్ళీ, మహబూబ్ బాషా, ఖాదర్, జగదీశ్వరి, కృష్ణమూర్తి, చైతన్య, మని, సూరి, చిన్న, షాజహాన్, శ్రీనివాసులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

పుత్తూరురూరల్, మార్చి 24 ప్రభాతవార్త:

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో డా. కృష్ణకాంత్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో, టీబీ సూపర్‌వైజర్ తిరుమలయ్య, నవీన్, వైద్య సిబ్బంది, నగరి ప్రివెన్షన్ సేవ సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణకాంత్ మాట్లాడుతూ ఆస్పత్రిలో ఉన్న ఆర్టిపీసీఆర్ మిషన్ ద్వారా ఉచితంగా పరీక్షలు చేయించుకుని టీబీ అని నిర్ధారణ అయితే ప్రభుత్వాస్పత్రిలో మందులు ఉచితంగా ఆరు నెలలు మింగాలని, నిక్షణ పోషణ యోజన ద్వారా ప్రతినెల 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలోఅవునుమనంటీబీఅంతంచేయవచ్చుఅనే నినాదంతో ర్యాలీని విజయవంతం చేశారు.

## సైకిల్‌కి ఓటేసి గెలిపించాలి - గాలి భానుప్రకాష్

పుత్తూరురూరల్, మార్చి 24 ప్రభాతవార్త:



పుత్తూరు మున్సిపాలిటీ 2వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలో ఇంటింటికి వెళ్లి బాబు సూపర్ సిక్స్ కరపత్రాలు అందిస్తూ ప్రజల సమస్యలను నగరి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకు చేకూర్చే లబ్ధిని ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో ఎంత మంది విద్యార్థులు చదివితే అంత మందికి 15 వేలు, ఆడ బిడ్డ నిధి ద్వారా ప్రతి స్త్రీకి నెలకు 15 వందలు, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా 20 వేలు ఆర్థిక సాయం అందజేస్తుందని తెలిపారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## క్షురికాపురంలో బాబు సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ

విజయపురం, మార్చి 24 ప్రభాతవార్త:

మండలంలోని క్షురికాపురంలో ఆదివారం బాబుసూపర్‌సిక్స్ కరపత్రాలను మండల టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. టీడీపీని ఆదరించి రాష్ట్ర భవిష్యత్తు కోసం బాబును సీఎం చేయాలని ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి చుక్కా ధనంజయయాదవ్, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబు యాదవ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, సర్పంచ్ శేఖర్, నాయకులు గజేంద్రనాయుడు, బాలాజీ, గోపినాయుడు, సుధాకర్‌నాయుడు, మధుసూదన్‌రావు, దశరథరాజు, సుధాకర్‌రాజు, మధునాయుడు, శివయ్య నాయుడు, శరత్, దొరైరాజు, బెంజిమన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన సంద్రమైన బోయకొండ



బోయకొండ(చౌడేపల్లి), మార్చి 24 ప్రభాతవార్త
శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ ఆలయం భక్తులతో నిండింది. ఆదివారం కొండ దినం కావడంతో రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక, తమిళనాడు తదితర ప్రాంతాల వారు తరలిరావడంతో యాత్రీకుల రద్దీ అధికమైంది. ఉదయాన్నే వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం అలంకరణ గావించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. వేసవిని దృష్టిలో వుంచుకొని భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఛైర్మన్ నాగరాజరెడ్డి, ఇఒ చంద్రమౌళి, ధర్మకర్తల మండలి సభ్యుడు పవన్‌రాయల్, భారతి, ఆలయ అర్చక, అధికార, సిబ్బంది భక్తులకు సేవలందించారు.

## మోహినీ అవతారంలో శ్రీ అలఘునాథుడు



గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త
గూడూరు పట్టణంలోని శ్రీ అళఘునాథ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్స వాలు వైభవంగా సాగుతున్నాయి. మోహిని అవతారంలో స్వామివారు దర్శనమిచ్చారు. మాడ వీధి ఉత్సవం నిర్వహించారు. లక్ష్మా జయంతి సంద ర్భంగా మహిళలచే సామూహిక కుంకుమ పూజ వైభవంగా జరిగాయి. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసా దాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా బట్ట శ్రీనివాసులు ధర్మపత్ని కృష్ణమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

### జాతీయ ఫిస్ట్‌బాల్ పోటీల్లో
## బృందావన్‌కు గోల్డ్‌మెడల్

చిత్తూరురూరల్, మార్చి 24 ప్రభాతవార్త:



చిత్తూరు పట్టణం, సంతపేటలోని బృందావన్ పాఠశాల విద్యార్థినులు తమిళనాడు కాంచీపురంలో జరిగిన నేషనల్ ఫిస్ట్‌బాల్ కాంపిటీషన్‌లో అత్యంత ప్రతిభ కనబరచి గోల్డ్‌మెడల్ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ శైలజకుమారి తెలిపారు.. వీరికి రిటైర్డు అసిస్టెంట్ కమీషనరు ఆఫ్ కస్టమ్స్ఎం. హలగేషన్, అసిస్టెంట్ కమీషనరు ఆఫ్ పోలీస్ కె, రాజపాండ్యన్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందజేసారని, అలాగే ఉత్తమ క్రీడాకారిణిగా ఎంపికైన బివి హాసినిమనును మెడల్‌తో సత్కరించినట్లు పేర్కొన్నారు. విద్యార్థినులను అభినందించడంతో పాటు చదువుతోపాటు ఆటలు చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

## తిరువీధుల మెరసీ ఈదేవదేవుడూ

పుంగనూరు,మార్చి 24 ప్రభాతవార్త :



శ్రీకల్యాణవేంకటరమణ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి స్వామి వారి మూలవిరాట్‌తో పాటూ శ్రీదేవి, భూదేవ రులకు నిత్యాభిషేకాలు చేసిన తరువాత కళ్యాణోత్సవాన్ని ఆలయ ఆవరణలో వైభవంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు ఈ ఉత్సవంలో పాలొ ్గన్నారు. తితిదే అధ్వర్యంలో ఉదయం పూర్ణకుంభ హోమం నిర్వహించారు.అనంతరం మూడుగంటల పాటూ జరిగిన కళ్యాణోత్సవ కార్యక్ర మాలలో ప్రతి అంకాన్ని వేదోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా నిత్యకళ్యాణవరుడైన శ్రీవారు తిరుమాడ వీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి స్వామివారికి గజవాహనోత్సవం నిర్వహించారు. పర్యవేక్షణాధికారి మునేంద్రబాబు అధ్వర్యంలో జరిగింది.

## ఏప్రిల్ 5నుండి 13వరకు
## కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



తిరుపతి, మార్చి 24ప్రభాతవార్త:
తిరుపతిలోని కోదండరామ స్వామి ఆలయంలో ఏప్రిల్ 5వతేదీ నుండి 13వతేదీ వరకు వైభవంగా జరగ నున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఏప్రిల్ 4న బ్రహ్మోత్స వాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం 7గంటల నుండి 8.30గంటలవరకు, రాత్రి 7గంటల నుండి 8.30గంటల వరకు స్వామివారి వాహనసేవలు జరుగుతాయి. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు ఏప్రిల్ 5వతేదీ శుక్రవారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనం, ఏప్రిల్ 6వతేదీ శనివారం ఉదయం చిన్నశేషవాహనం,రాత్రి హంసవాహనం, 7వతేదీఉదయం సింహపు వాహనం,రాత్రి ముత్యపుపందిరివాహనం, 8న ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాల వాహనం, 9వతేదీ మంగళవారం ఉదయం పల్లకీ ఉత్సవం,రాత్రి గరుడవాహనం, 10న ఉదయం హనుమంతవాహనం, రాత్రి గజవాహనం, 11వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 12వతేదీ శుక్రవారం ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 13వతేదీ శనివారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో ముగుస్తాయి.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతుంది
### - మంత్రి రోజా



విజయపురం, మార్చి 24 ప్రభాతవార్త:
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతుందని మంత్రి రోజా పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని విజయపురం దళితవాడలో త్రీ స్టార్ టీం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు క్రికెట్ టోర్నీ నిర్వహించారు. టోర్నీలో 30 టీంలు పాల్గొనగా విజయపురం దళితవాడ టీం విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల వలన యువత జీవితంలో మంచి నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.30 వేలు మంత్రి రోజా పంపిణీ చేశారు. రెండో బహుమతిని విజయపురం సర్పంచ్ మురళీకృష్ణారెడ్డి రూ.20 వేలు తిరుత్తణి టీంకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంజు బాలాజీ, సర్పంచ్‌లు జపమేరీ ప్రసన్నకుమార్, మురళీకృష్ణారెడ్డి, నాయకులు రాజాదాస్, శివరాజు, కుమార్, సుధాకర్, ప్రతాప్‌రాజు, రమేష్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక గ్రామాలు, పులికాట్ దీవులపై జిల్లా అధికారుల ప్రత్యేక దృష్టి

తడ, మార్చి 24 ప్రభాతవార్త
తడ మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చిన తర్వాత సార్వత్రిక ఎన్నికలు ఇప్పుడే జరుగుతున్నాయి. తిరుపతికి తీరప్రాంతం రావడం కూడా ఇదే తొలిసారి. దీనితో జిల్లా అధికార యంత్రాంగం సమస్యాత్మక గ్రామాలు, పులికాట్ దీవులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏర్పాట్లు చేస్తున్నారు. తీరప్రాంతాల్లో పోలింగ్ జరిగే భవనాలు పెచ్చులూడిపోయి పాతబడినవి కావడంతో వాటిని మళ్లీ అందుబాటులోకి తీసుకొస్తున్నారు. పులికాట్ సరస్సులో పడవలపై ఇరకందీవి వంటి సమస్యాత్మక గ్రామాలకు వెళ్లి ఒకరోజంతా గడిపిన సందర్భాలు ఉన్నాయి. ప్రత్యేకించి జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీషా ఆధ్వర్యాన జిల్లాకు చెందిన ఉన్నతాధికా రులు, స్థానిక అధికారులు, పోలీసులను కూడా తీసుకెళ్లి అక్కడ ఏర్పాట్లు పరిశీలించడం విశేషం. ఇప్పటికే అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్లు, ప్రిసైడింగ్ అధికారులు, నోడల్ అధికారులను నియమించిన ప్రభుత్వం కలెక్టర్ ఆధ్వర్యంలో కీలక సమావేశాలు నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలు ఇప్పటికే గుర్తించిన కారణంగా రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులు కూడా ఆయా చోట్ల పర్యటించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. పలు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడమే కాకుండా వాటి పనితీరుపై కూడా నిఘా పెంచారు. సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఆర్డీఓ చంద్రమునిని నియమించారు. ఆయన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులైన ఆయా మండలాల తహశీల్దార్లతో కలిసి ప్రతి పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు కూడా మొదలయ్యాయి. అక్కడున్న చెత్తాచెదారాలు, పిచ్చి మొక్కలను తొలగించి పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చేవారు ప్రశాంతంగా ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నారు. పోలింగ్






ఇటీవల సమస్యాత్మక గ్రామమైన తడ మండలం ఇరకందీవికి పడవలో వెళ్లి పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలించిన అధికారులు

సమోదై ఉన్నారు. వీరిలో 85 ఏళ్లు నిండిన సీనియర్ సిటిజన్లు 1079 మంది కాగా, ఎన్‌ఆర్‌ఐ ఓటర్లు 27 మంది ఉన్నారు. మొత్తం 304 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తుండగా, 1885 మంది పోలింగ్ సిబ్బందిని నియమిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గం మొత్తంమీద 90 సమస్యాత్మక గ్రామాలను గుర్తించారు. తిరుపతి జిల్లా కలెక్టర్‌తో పాటు ఎస్పీ కృష్ణకాంత్‌పటేల్, జాయింట్ కలెక్టర్ జ్ఞానచంద్ర, డిఆర్‌ఓ పెంచలకిషోర్, పలువురు ఆర్డీఓలు, డిఎస్పీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలన్నీ నిర్వహిస్తున్నారు.

## అభివృద్ధి చూశారు..
## వైసీపీ వైపు అడుగులేస్తున్నారు : మంత్రి రోజా



నగరి, మార్చి 24 ప్రభాతవార్త:
నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందుతున్న సంక్షేమం పలువురిని వైసీపీ పార్టీ వైపుకు అడుగులు వేయిస్తోంది. ఒక వార్డు నుంచి 400 మంది వైసీపీ పార్టీలో చేరడం ఇందుకు తార్కాణంగా నిలుస్తోంది. ఆదివారం టీఆర్ కండ్రిగకు చెందిన మాజీ కౌన్సిలర్ వెంకటేష్, సాయి, వినోద్, అనంతప్పనాయుడు కండ్రిగకు చెందిన హరి, గోవిందస్వామి, సురేష్, చంద్ర, బుగ్గ కండ్రిగకు చెందిన శివ, దుర్గాప్రసాద్, రవి, మేఘనాథం, మణి, భాస్కర్, జగన్నాథంల సమక్షంలో సుమారు 400 మంది వైసీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి నివాస కార్యాలయం వద్దకు విచ్చేసిన వీరిని మంత్రి రోజా పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన నేతలు మాట్లాడుతూ మా వార్డులో అభివృద్ధి పనులు కూడా బాగా జరుగుతోందని, ముఖ్యంగా మా వార్డు ప్రజల ఆరాధ్యదైవమైన నేత్ర ప్రధాయణి దేశమ్మ దేవత ఆలయాన్ని మంత్రి 3 కోట్లు వెచ్చించి పునర్మించి అన్ని వసతులు కల్పించి ఆలయ ప్రదిష్టను ఇనుమడింపచేశారన్నారు. పార్టీ గెలుపు కోసం జగనన్నను ముఖ్యమంత్రిని చేయడం కోసం అందరం కలిసి పోరాడుదామని మంత్రి రోజా తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నీలమేఘం, దేశమ్మ దేవాలయ ఛైర్మన్ వేణుబాబు, వైసీపీ నాయకులు భాస్కర్, శశికుమార్, ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎంఎల్‌ఏ
### -రోడ్డు ప్రమాదబాదితులను ఆస్పత్రికి తరలింపు



శ్రీకాళహస్తిరూరల్, మార్చి 24 ప్రభాతవార్త
మండలంలోని జగ్గరాజుపల్లి వద్ద ఓవివాహానికి హజరై తిరుగు ప్రయా ణంలో ఉన్న ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి కారులో వెళ్తుండగా దారిలో రెండు ఆటోలు డీకొని యా క్సిండ్ అయిన సంఘటన చూసిన వెంటనే గాయపడిన వారిని తన వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తర లించారు.అలాగే వారి అవసరాలకు రూ.10వేలు అందించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఏమైనా అవసరమైతే తిరుపతికి కూడా తరలించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. గతంలో కూడా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరిగిన పలు ప్రమాదాల్లో గాయపడిన వారిని తన వాహనంలో ఆస్పత్రికి తరలిస్తూ మానవత్వం చాటుకున్న విషయం తెలిసిందే.

## ప్రైవేటు వ్యక్తుల భూముల దోపిడీ
### - జిల్లా టిడిపి అధ్యక్షుడు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు ధ్వజం



చిత్తూరు, మార్చి 24 ప్రభాతవార్త:
రాష్ట్రంలో ఇప్పటికే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం భూగర్భ గనులు, ఇసుక, మద్యం వ్యాపారాలతో కోట్లాది రూపాయలు దోచుకొందని, ఇప్పుడు అదంతా చాలకుండా ప్రైవేటు వ్యక్తుల భూములను స్వాధీనం చేసుకొంటోందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు ధ్వజమెత్తారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, జిల్లా పార్టీ ప్రధాన క్యాదర్శి కోదండయాదవ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వెంకిటీల సురేంద్రకుమార్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్‌లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీరు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం సహజ వనరులు ఎలా దోపిడి చేయాలి, ప్రైవేటు వ్యక్తుల ఆస్తులు ఎలా కాజేయాలి! ఇది ప్రశ్నించిన మీడియా, న్యాయవ్యవస్థ, ప్రతిపక్ష పార్టీలను ఎలా ముప్పతిప్పలు పెట్టాలి! వారిపై తప్పుడు కేసులు నమోదు చేసి ప్రజలను భయభ్రాంతులను చేసి రాష్ట్రంలో తమ అధికారంను నిలుపుకోవడమే లక్ష్యంగా అడుగులు వేస్తోందని ఆరోపించారు. కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో బాలసుబ్బారావు అనే రైతుకు చెందిన 3.10 ఎకరాల భూమిని కొత్త చట్టం మేరకు అధికారులు వైకాపా నాయకురాలు కట్ట శ్రావణి పేరిట బదిలీ చేయడంతో ఆ కుటుంబంలోని ముగ్గురు సభ్యులు ఆత్మహత్య చేసుకొన్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీరని అన్యాయం చేస్తున్న కొత్త భూ చట్టంను సత్వరం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర భవిష్యత్తు మార్చేది చంద్రబాబే
### - ఎమ్మెల్సీ డా।। కంచర్ల శ్రీకాంత్

కుప్పం, మార్చి 24 ప్రభాతవార్త



రాష్ట్ర, కుప్పం భవిష్యత్తు మార్చేది తెదేపా అధినేత చంద్రబాబు నాయుడేనని ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా।। కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు గాజులఖాదర్‌బాషా, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి డా।। బిఆర్ సురేష్‌బాబుతో కలసి మాట్లాడారు.సోమ, మంగళ వారాల్లో చంద్రబాబు కుప్పంలో పర్యటిస్తారన్నారు. కుప్పం బస్టాండులో సోమవారం సుమారు 15వేల మంది ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రజాగళం బహిరంగసభలో ప్రసంగిస్తారన్నారు. అంతకుముందు మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. సాయంత్రం ఇఫ్తార్‌విందులో పాల్గొని పార్టీ శ్రేణులతో సమావేశమవుతారన్నారు. మంగళవారం బాబునగర్‌లో ప్రచారం, పార్టీ కార్యాలయం వద్ద తెలుగుయువత శ్రేణులతో సమావేశం నిర్వహిస్తారన్నారు. అదేరోజు సాయంత్రం కుప్పం పార్టీ కార్యాలయం వద్ద తెదేపా, జనసేన, బిజెపి శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేస్తారన్నారు. ప్రజలు కూడా బహిరంగసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి మాట్లాడుతూ సిఎం జగన్ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా కడపజిల్లా ఒంటిమిట్టలో సుబ్బారావు కుటుంబం తన భూమి కబ్జాకు గురికావడంతో ఆత్మహత్యకు పాల్పడడం శోచనీయమన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జులు సత్యేంద్రశేఖర్, రవి, ప్రతాప్, మాజీ ఎంపిపి డా।। వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమపథకాల్లో లబ్ది కలిగించాం
### - ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్



కుప్పం, మార్చి 24 ప్రభాతవార్త
కుప్పం నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల్లో లబ్ది కలిగించామని ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ , జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, మున్సిపల్ ఛైర్మన్ డా।। సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్ పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధి పరమసముద్రం గ్రామంలో గడపగడపకు కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోకి 1400కోట్ల రూపాయలు సిఎం జగన్ జమచేశారన్నారు. కుప్పం మున్సిపాలిటీలో 66కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీట వేశామన్నారు. సచివాలయాలు, ఆర్‌బికెలు, విలేజ్ హెల్త్ క్లినిక్ తదితరాలు ఏర్పాటుచేసి ప్రజల చెంతకే పాలన తెచ్చామన్నారు. అవసరమైన చోట్ల తారు, సిసి రోడ్లు నిర్మించామన్నారు. ప్రజలు కుప్పం ఎమ్మెల్యేగా ఈసారి ఎమ్మెల్సీ భరత్‌ను గెలిపించాలని కోరారు. కుప్పం అభివృద్ధి బాధ్యత తమపై ఉందన్నారు. కార్యక్రమాల్లో స్థానిక నేతలు జయశంకర్, మూర్తి, ఆంజనేయగుడి ఛైర్మన్ కుమరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకం ఆధ్వర్యంలో పాల్గుణ పౌర్ణమి సందర్భంగా
## సత్యనారాయణ వ్రతం

వరదయ్యపాలెం, మార్చి 24, ప్రభాతవార్త



గోవర్ధనపురంలోని లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాల్గుణ పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్రతంను వైభవంగా నిర్వహించారు. లోకా ఫౌండేషన్ ఆధ్యాత్మిక విభాగం కోఆర్డినేటర్ బొప్పన రమేష్ పర్యవేక్షణలో చేపట్టిన ఈ సత్యనారాయణ వ్రతంలో స్వామి వారి భక్తులు, భక్తి శ్రద్ధలతో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. జ్యోతి ప్రజల్వన, గణపతి పూజ, లక్ష్మి పూజ, పంచలోహ పాలికలు, నవగ్రహ పూజ, అష్ట దిక్పాలకులు, రమాదేవి సమేత సత్యనారాయణ స్వామికి సహస్ర నామ పూజలు నిర్వహించారు. దూప, దీప నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కథలను భక్తులను వినిపించి వివరించారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో లోకా ఫౌండేషన్ ప్రతినిధులు ఆచార్య ఆనంద్ గిరిజి, లోకేష్ దాసాజి, లక్ష్మీదాసాజి, సునీల్ జి, భాస్కర్ రెడ్డి, పృథ్వి రవి, గుత్తి త్యాగరాజు, బాలకృష్ణ, లోకా ఫౌండేషన్ సిబ్బంది, మీడియా మిత్రులు, భక్తులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో
## తిరుపతి కలెక్టర్ లక్ష్మీ శ

తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:
శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలుఅందుకున్నారు.







# శ్రీకాళహస్తిలో టిడిపికి జోష్: వైకాపాకు షాక్!



శ్రీకాళహస్తిలో ర్యాలి నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి,మార్చి 24 ప్రభాతవార్త
శ్రీకాళహస్తి పట్టణంలో తెలుగుదేశంలో జోష్ పెరిగింది. గత వారం రోజులుగా పార్టీలో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతుంది. శ్రీకాళహస్తి శాసనసభ్యునికి అత్యంత సన్నిహితంగా 2019లో ఎన్నికల్లో మెలిగిన వారు, వివంపల్లిలో అత్యంత సన్నిహితులు గుడ్‌బై చెప్పి తెలుగుదేశం కండువాలను కప్పుకుంటు న్నారు. వైకాపాలో చక్రం తిప్పిన వారు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో చేరుతు న్నారు. ఈ నేపథ్యంలో 2019 ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన లక్కమనేని మధు తన అనుచరులు వెయ్యి మందితో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని పార్టీ కార్యాలయంలో ఉమ్మడి తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సుధీర్‌రెడ్డిని, లక్కమనేని మధును భారీపూలమాలతో సత్కరించారు.

### పట్టణంలో భారీ ర్యాలీ

శ్రీకాళహస్తి పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం వెలమపాళెం నుంచి లక్కమనేని మధు భారీ ర్యాలి ఏర్పాటు చేసారు.ఈ ర్యాలిలో ముఖ్యఅతిదిగా తిరుపతి పార్లమెంటు పార్టీఅధ్యక్షుడు నరసింహాయాదవ్ హాజరయ్యారు. ర్యాలిలో లక్కమనేని మధుతో పాటు దేశం అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి, ఆయన తల్లి బొజ్జల బృందమ్మ, జంగాలపల్లి తులసీ రామిరెడ్డిలు ఉన్నారు.మాజీ మంత్రి కనుమూరి బాపిరాజుకు అత్యంత సన్నిహి తంగా మెలిగిన లక్కమనేనిమధు కొంత కాలంగా అధికార పార్టీతో విభేదించి ఉన్నారు. ఆతన్ని బుజ్జగించటానికి సాక్షాత్తు శాసనసభ్యుడే ప్రయత్నించారు.కానీ ఆతను సర్దుకోలేదు. దాంతో మధు తెలుగుదేశం పార్టీలో చేరటానికి నిశ్చయించుకున్నారు.దాంతో ఆదివారం భారీ ర్యాలి ఏర్పాటు చేసారు.దాంతో పట్టణంలో గంటకు పైబడి ట్రాఫిక్ స్థంభించింది, మధుతో పాటు మాజీ కౌన్సిలర్ రవీంద్రబాబు,సాయి, నవీన్, వారి మిత్ర బృందం గౌస్ బాషా,మస్తాన్,అబ్దుల్ కరీమ్, షేక్ మైను, రంగాచారి, సరేంద్ర, లక్ష్మణ్, లక్ష్మీపతి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, శ్రీకాళహస్తి జడ్పీటిసి వెంకటసుబ్బారెడ్డి, మాజీ జడ్పీటిసి వెంకటాచలం, తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, పూడి మాజీ సర్పంచ్ మునిరత్నం, మాజీ సర్పంచ్ బత్తిరెడ్డి, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.